ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16-09-2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నూతన ఆవిష్కరణలు , డిజిటల్ విప్లవం , ఆధునిక తయారీ రంగాలు భారత దేశ ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచే ప్రధాన అంశాలని ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ - నైజెల్ క్లార్క్ అన్నారు.

2. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు భూటాన్‌లో పర్యటిస్తారు.

3. ఈరోజు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

**4.** దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---

## IMF - INDIA

నూతన ఆవిష్కరణలు , డిజిటల్ విప్లవం , ఆధునిక తయారీ రంగాలు భారత దేశ ఉత్పాదకతను, పోటీతత్వాన్ని పెంచే ప్రధాన అంశాలని ఐఎంఎఫ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ - నైజెల్ క్లార్క్ అన్నారు. న్యూఢిల్లీ, ముంబై, చెన్నై నగరాల్లో ఐదు రోజుల పర్యటనను ముగించుకున్న అనంతరం క్లార్క్ మాట్లాడుతూ.. భారత్ బలమైన ఆర్థిక పునాదులు , ప్రైవేట్ రంగ ప్రగతిశీలత, వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంతో - ప్రపంచ ఆర్థిక వృద్ధి తదుపరి దశను నడిపించే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించారు. అంతర్జాతీయ ఆర్థిక విస్తరణలో భారత్

కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. భారత్‌లోని ప్రైవేట్ రంగం , అపారమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు, సాంకేతికత - తయారీ రంగాల్లో వస్తున్న వేగవంతమైన పురోగతిని క్లార్క్ కొనియాడారు.

NSD

**JAISHANKAR BHUTAN**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు భూటాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా భూటాన్ విదేశాంగ మంత్రి లియోన్‌పో డి.ఎన్. ధుంగ్యెల్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే భూటాన్ రాజుతో, ఆ దేశ ప్రధానమంత్రితో కూడా సమావేశ మవుతారు. భారత్ - భూటాన్ దేశాల మధ్య క్రమం తప్పకుండా జరిగే ఉన్నత స్థాయి పర్యటనల ఆనవాయితీలో భాగంగా ఈ పర్యటన సాగుతోందని విదేశాంగ శాఖ తెలియజేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సన్నిహిత స్నేహ సంబంధాలను , సహకారాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని వెల్లడించింది.

NSD

**PM - SEMICON INDIA**

న్యూఢిల్లీలోని యశోభూమిలో రేపు ఐదవ ఎడిషన్ 'సెమికాన్ ఇండియా 2026'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభి స్తారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సు గ్లోబల్ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. పరిశ్రమల భాగస్వామ్యం, ఆవిష్కరణలు, తయారీ సామర్థ్యం, పెట్టుబడుల సేకరణ, భవిష్యత్ నైపుణ్యాల అభివృద్ధి ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం. ఈ సదస్సులో 600కు పైగా ఎగ్జిబిటర్లు, 300 అంతర్జాతీయ సంస్థలతో పాటు 40కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు . ప్రపంచ సెమీకండక్టర్ రంగంలో నమ్మకమైన భాగస్వామిగా భారతదేశ స్థానాన్ని బలోపేతం

చేయడానికి, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాల అన్వేషణకు ఈ కార్యక్రమం ఉపకరిస్తుంది.

NSD

## CHOUHAN - BIHAR VISIT

కేంద్ర వ్యవసాయ, సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు బీహార్ లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రంలో వరద పరిస్థితులను పరిశీలించి , సహాయక చర్యలను అధికారులతో సమీక్షిస్తారు. వరద ప్రభావిత రైతులను , బాధితులను పరామర్శిస్తారు. మరోవైపు బీహార్‌లో వరద తీవ్రత ఇంకా ఆందోళనకరంగానే ఉంది. 15 జిల్లాల్లోని దాదాపు 50 లక్షల మంది ప్రజలు వరదల వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యార ని- విపత్తు నిర్వహణ శాఖ తెలిపింది. గంగ , గండక్, కోసి, పున్‌పున్, బాగ్మతి, ఘాగ్రా నదులు పలు చోట్ల ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయని కేంద్ర జల సంఘం వెల్లడించింది.

NSD

## WORLD OZONE DAY

ఈరోజు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. భూమిపై జీవకోటిని కాపాడటంలో ఓజోన్ పొర వహిస్తున్న కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ రోజును కేటాయించారు. సూర్యుడి నుంచి వచ్చే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాలను అడ్డుకునే ఓజోన్ పొరను 'భూమికి రక్షణ గొడుగు 'గా అభివర్ణిస్తారు. ఇది చర్మ క్యాన్సర్ , శుక్లాలు, పర్యావరణ వ్యవస్థకు జరిగే నష్టాన్ని నివారిస్తోంది. చల్లని గ్రహం కోసం ప్రపంచ దేశాల చర్యలు అనేది ఈ సంవత్సరం ఓజోన్ దినోత్సవ ఇతివృత్తం గా ఉంది . ఓజోన్ పొర పరిరక్షణలో అంతర్జాతీయ సహకారం , సాధించిన విజయాలను , వాతావరణ మార్పులపై తీసుకుంటున్న చర్యలను ఈ ఇతివృత్తం ప్రతిబింబిస్తోంది. పర్యావరణ హిత సాంకేతికతలను , సురక్షితమైన ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన బాధ్యతను గుర్తుచేస్తోంది.

NSD

**MINISTERS-WORLD OZONE DAY**

ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా కేంద్ర పర్యావరణ , అటవీ, వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఒక సందేశం ఇస్తూ.. ఓజోన్ పొర సూర్యుడి నుంచి వచ్చే ప్రమాదకరమైన అతినీలలోహిత కిరణాల నుంచి భూమిని కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. ఓజోన్ పొర పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి ఇంట్లోనే ప్రారంభమవుతుందని .. ఈ రోజు మనకు గుర్తుచేస్తుందని అన్నారు. ఇళ్లలో ఎయిర్ కండిషనర్లను 24 డిగ్రీల సెల్సియస్ వద్ద నిర్వహించడం , ఎక్కువ విద్యుత్ సామర్థ్యం ఉన్న ఉపకరణాలను ఎంచుకోవడం వంటి చిన్న చిన్న చర్యలు హానికర ఉద్గారాలను తగ్గించి , ఆరోగ్యకరమైన భూమిని అందిస్తాయని అన్నారు. ఓజోన్ పొరను కాపాడుకోవడం వల్ల మానవాళి ఆరోగ్యం , జీవవైవిధ్యం, వాతావరణ స్థిరత్వం సురక్షితంగా ఉంటాయని కీర్తి వర్ధన్ సింగ్ చెప్పారు. సురక్షితమైన భవిష్యత్తు కోసం పర్యావరణ హిత అలవాట్లను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

NSD

**JAISHANKAR - ICWA**

సొంత నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ, వ్యూహాత్మక స్వతంత్రతపై నమ్మకంతోనే ప్రపంచ వ్యవస్థకు భారత్ కట్టుబడి ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చెప్పారు. నిన్న ఢిల్లీలో జరిగిన 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ ' 25 ఏళ్ల ఉత్సవ ముగింపు సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రపంచంలో ఎన్ని అస్థిర పరిస్థితులు ఉన్నా భారత్ మరింత అభివృద్ధి చెందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో భారత దౌత్యం , ఆర్థిక వ్యవస్థ, దేశీయ సామర్థ్యాలు ఎంతగానో పెరిగాయని , ఇవి ప్రపంచ దేశాలతో మన సంబంధాలపై సానుకూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. భారత దౌత్య విధానానికి - శాంతి , అభివృద్ధే ఎప్పుడూ ప్రధాన లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు.

బైట్: **JAISHANKAR**

**NSD**

## IMD - WEATHER

దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అండమాన్ నికోబార్ దీవులు , అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. కేరళ, మాహే, పంజాబ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి ప్రాంతాల్లో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. మరోవైపు బీహార్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, ఒడిశా, రాజస్థాన్ రాష్ట్రాల్లో రాగల రెండు రోజుల పాటు ఉరుములు , మెరుపులతో కూడిన వాతావరణం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్, గుజరాత్, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది.

NSD

## NEPAL - DEATH TOLL

నేపాల్‌ను ముంచెత్తిన వరదల దాటికి మరణించిన వారి సంఖ్య 1,399కి చేరింది. ఎనిమిది ప్రభావిత జిల్లాల్లో గాలింపు చర్యలు కొనసాగుతుండగా .. మరిన్ని మృతదేహాలు బయటపడ్డాయి. భద్రతా బలగాలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. కాగా, ఇప్పటివరకు 5 వేల 170 మందికి పైగా ఆచూకీ లభించలేదని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఇప్పటివరకు 13 వేల 742 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ఆగస్టు 26న నేపాల్-టిబెట్ సరిహద్దు వద్ద మంచు-ప్రాంతంలో కొండ చరియలు విరిగిపడటంతో వచ్చిన ఈ వరదలు ఉత్తర , మధ్య నేపాల్‌లోని గ్రామాలు , పట్టణాలను పూర్తిగా ముంచెత్తాయి.

---

**SHUKLA MP-I 16.09.2026**

**WORLD OZONE DAY**

World Ozone Day is being observed across the globe, today. The day is dedicated to raising awareness about the crucial role of the ozone layer in safeguarding life on Earth. The theme for 2026 is "Global Action for a Cooler Planet." The theme highlights the achievements of international cooperation in protecting the ozone layer. It also connects ozone protection with climate-change action. The theme emphasises collective responsibility and sustained global action. It promotes the use of environmentally friendly technologies and safer alternatives. 2026 marks the 10th anniversary of the Kigali Amendment to the Montreal Protocol. The Kigali Amendment was adopted in 2016. Often described as "Earth's umbrella, the ozone layer acts as a protective shield, blocking harmful UV radiation from the sun. This natural barrier significantly reduces the risk of skin cancer, cataracts, and damage to ecosystem

**NET/0645**

**SHUKLA MP-I 16.09.2026**

**IMF - INDIA**

International Monetary Fund (IMF) says, India has the potential to power the next wave of global growth, supported by its strong economic foundations, private-sector dynamism and expanding technological capabilities. IMF Deputy Managing Director Nigel Clarke described India as the world's fastest-growing major economy and a central contributor to international economic expansion. He made this statement after completing a five-day visit to India that included meetings in New Delhi, Mumbai and Chennai. Clarke praised India's dynamic private sector, deep talent pool, and rapidly advancing capabilities in technology and manufacturing. He identified innovation, digital transformation, advanced manufacturing and wider technology adoption as important drivers of productivity and competitiveness. During the visit, he met Finance Minister Nirmala Sitharaman, RBI Governor Sanjay Malhotra and NITI Aayog Vice Chairman Ashok Kumar Lahiri. Clarke said his discussions with Indian policymakers covered the country's economic outlook, changes in the global environment and measures needed to support sustainable and inclusive growth.

**RUPESH/IANS/0653**

**GAURAV :: JATIN DP-I 16.09.2026**

**JAISHANKAR BHUTAN**

External Affairs Minister Dr. S. Jaishankar will be on a two day official visit to Bhutan from today. During the visit, Dr Jaishankar will hold bilateral talks with Foreign

Minister of Bhutan Lyonpo D.N. Dhungyel. He will receive a royal audience with the King of Bhutan and call on Prime Minister of Bhutan. The Ministry of External Affairs said, the visit is in keeping with the tradition of regular high-level exchanges between India and Bhutan, and to further strengthen the existing close ties of friendship and cooperation between the two countries.

**<><><>ANUPAM MISHRA/MAIL/0959 HRS**

**SHUKLA :: AARTI MP-I 16.09.2026**

**CHOUHAN - BIHAR VISIT**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan is arriving in Bihar today on a day-long visit. The visit is being made on the directions of Prime Minister Narendra Modi. During the visit, Mr. Chouhan will take stock of the flood situation, review relief and rescue operations, and meet flood-affected farmers and families. Here is a report:

**[V/C- ABHISHEK DAS]**

***The Union Minister will begin his visit with an aerial survey of the flood-affected areas of Dighwara and Maner in Patna district. He will then visit Tarsia and Saraipur villages in Hajipur. In Patna, Mr. Chouhan will hold a high-level meeting with Chief Minister Samrat Choudhary and senior officials. The meeting will review the flood situation, disaster management, relief and rescue operations, and the assistance being provided to affected farmers. The Union Minister will also visit Munger and Bhagalpur. Meanwhile, the flood situation in Bihar continues to remain serious. According to the Disaster Management Department, nearly 50 lakh people in 15 districts have been affected by floods. According to information received from the Central Water Commission, the Ganga, Gandak, Kosi, Punpun, Bagmati and Ghaghra rivers are flowing above the danger mark at several places. Abhishek Das Akashawani News Patna.***

**ABHISHEK DAS, PATNA, MAIL, 0730**

**SHUKLA MP-I 16.09.2026**

**IMD - WEATHER**

India Meteorological Department has forecast heavy rainfall over Andaman and Nicobar Islands, Arunachal Pradesh, Assam, Meghalaya, Haryana, Chandigarh and Delhi today. Similar Weather Conditions are also expected to prevail over Kerala, Mahe, Punjab, Sub Himalayan West Bengal, Sikkim,Tamil Nadu, Puducherry and Karaikal for the day. Met Department said that thunderstorms and lightning conditions will continue over Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Odisha and Rajasthan for the next two days. Similar Weather Conditions are also expected to prevail over Andhra Pradesh, Chhattisgarh, Gujarat, Lakshadweep, Madhya Pradesh,Uttar Pradesh, and Uttarakhand for today.

**NISHA/RISHU/0648**

**GAURAV DP-I 16.09.2026**

**MINISTERS-WORLD OZONE DAY**

On World Ozone Day today, Minister of State for Environment, Forest and

Climate Change Kirti Vradhan Singh said that the ozone layer is the shield against harmful UV rays. In a social media post, the Minister highlighted that the day reminds that protecting the ozone layer starts at home. He said that simple measures, like maintaining ACs at 24 degree Celsius and choosing efficient appliances, reduce emissions for a healthier Earth. Mr Singh said preserving the ozone layer safeguards human health, biodiversity and climate stability. He also called on the citizens to embrace sustainable practices for a safer future.

**<><>RISHU/ANKIT/1000 HRS**

**SHUKLA MP-I I 16.09.2026**

**NEPAL - DEATH TOLL**

The death toll in Nepal flash floods climbed to 1,399 as more bodies were recovered from the eight affected districts. The joint command of security personnel is continuing its search and rescue operations, with the number of missing people estimated to be 5,170. Officials said, a total of 13,742 people have been rescued so far. The flash floods, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border on August 26, devastated towns and villages in northern and central Nepal. According to the latest data released by the National Disaster Risk Reduction and Management Authority, 364 bodies were recovered from Chitwan district, 232 from Nawalparasi East, 222 from Nawalparasi West, and 202 from Nuwakot. Similarly, 189 bodies were recovered from Rasuwa, 78 from Gorkha, 72 from Dhading and 38 from Tanahun.

**RUPESH/PTI/0502**

**GAURAV DP-I 16.09.2026**

**PM - SEMICON INDIA**

Prime Minister Narendra Modi will inaugurate the fifth edition of SEMICON India 2026 at Yashobhoomi in New Delhi tomorrow. The three-day conference will serve as a flagship platform, bringing together the global semiconductor and electronics ecosystem to foster collaboration, drive innovation, strengthen manufacturing capabilities, attract investment, and develop future-ready talent. The event will bring together over 600 exhibitors, 300 international companies, and delegations from more than 40 countries. The exhibition will feature six country pavilions, twelve State Government pavilions, and a dedicated Startup Pavilion. SEMICON India, is India's premier semiconductor conference and exhibition, jointly organised by the India Semiconductor Mission, the Ministry of Electronics and Information Technology, and SEMI. The event will feature high-level keynotes, panel discussions, and strategic sessions, focusing on emerging trends and critical areas across the semiconductor and electronics ecosystem, including semiconductor manufacturing and technology. The event provides a key opportunity for Indian and international companies to explore partnerships, investment opportunities, technology collaborations, and further strengthening India's position as a trusted global semiconductor partner. <><>**DIPENDRA/1202**